

దేవరకొండను అభివృద్ధి చేస్తా

మెయిన్‌లో...

ప్రజాపక్షం

జిల్లా అనుబంధం

నల్లగొండ సూర్యాపేట యాదాద్రి

సోమవారం | 29 ఏప్రిల్, 2024 | పేజీలు : 4

# ఎర్ర జెండాలు ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటాలి

138వ మేడే జయప్రదం చేయండి

సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు

ఏఐటియుసి రాష్ట్ర కార్యదర్శి ఎండి ఇమ్రాన్




**ప్రజాపక్షం/భువనగిరి రూరల్ :** ప్రపంచ కార్మిక దినోత్సవమైన మే డేను యాదాద్రి భువనగిరి జిల్లా వ్యాప్తంగా ఘనంగా నిర్వహించి ఎర్ర జెండాలు ఎగురవేసి కార్మికుల ఐక్యతను చాటాలని సిపిఐ జిల్లా కార్యదర్శి గోద శ్రీరాములు, ఏఐటీయూసీ రాష్ట్ర కార్యదర్శి ఎండీ ఇమ్రాన్ పిలుపునిచ్చారు. ఆదివారం సిపిఐ జిల్లా కార్యాలయంలో ఏఐటీయూసీ జిల్లా కౌన్సిల్ సమావేశం గోరేటి రాములు అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్రంలోని నరేంద్ర మోడీ ప్రభుత్వం దేశ సంపదను కార్పొరేట్లకు దోచిపేడుతున్నదని ఆరోపించారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పది సంవత్సరాలు అయిందని ఈ10 సంవత్సరాల కాలంలో కార్మికులకు కర్షకులకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో ఘోరంగా విఫలమైందని అన్నారు. సంవత్సరానికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని చెప్పిన బిజెపి ప్రభుత్వం హామీని అమలు చేయలేదని అన్నారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిజెపిని ఓడించి ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలని పిలుపునిచ్చారు. భవన నిర్మాణ కార్మికులకు వెల్ఫేర్ బోర్డు ద్వారా నెలకు పదివేల రూపాయల పెన్షన్ అందించాలని, గ్రామపంచాయతీ సిబ్బందిని పర్మనెంట్ చేయాలని కోరారు. 2021లో రాష్ట్ర ప్రభుత్వం తెచ్చిన 5 కనీస వేతనాల జీవోలకు గెజిట్ ఇచ్చి అమలు చేయాలని డిమాండ్ చేశారు. ఉపాధి హామీ పథకాన్ని కొనసాగిస్తూ పట్టణాలకు విస్తరించాలని, కాంటాక్ట్ అవుట్ సోర్సింగ్ మరియు స్కీం వర్కర్లను ప్రభుత్వం ఉద్యోగులుగా గుర్తించాలని కనీస వేతనం రూ.26,000 ఇవ్వాలని చెప్పారు. కార్మికులు పోరాడి సాధించుకున్న 44 కార్మిక చట్టాలను యధావిధిగా కొనసాగించాలని కార్మిక వ్యతిరేక నాలుగు లేబర్ కోడ్లను వెంటనే రద్దు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు గోరేటి రాములు, నాయకులు గనబోయిన వెంకటేష్, గోపగాని రాజు, సోమన సబిత, సామల శోభన్ బాబు, దాసరి లక్ష్మయ్య, పుట్ట రమేష్, పల్లె శ్రీనివాస్ ముదిగొండ బసవయ్య, పాపగల్ల శంకరయ్య, చింతల మల్లేష్, నర్సింహా, రాజు తదితరులు పాల్గొన్నారు.

## గ్రాడ్యుయేట్లను మోసం చేసిన బిఆర్ఎస్



మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డిని కలిసిన తీన్మార్ మల్లన్న

**ప్రజాపక్షం/సూర్యాపేట:** పది సంవత్సరాలు అధికారంలో ఉన్న బిఆర్ఎస్ పార్టీ ఉద్యోగాలు భర్తీ చేయకుండా గ్రాడ్యుయేట్లను మోసం చేసిందని మాజీ మంత్రి రాంరెడ్డి దామోదర్ రెడ్డి, ఖమ్మం, వరంగల్, నల్గొండ గ్రాడ్యుయేట్ ఎమ్మెల్సీ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి తీన్మార్ మల్లన్నలు అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని మాజీ మంత్రి, సూర్యాపేట నియోజకవర్గ ఇన్ చార్జీ రాంరెడ్డి దామోదర్ రెడ్డిని ఆయన నివాసంలో తీన్మార్ మల్లన్న మర్యాదపూర్వకంగా కలిసి మద్దతు కోరారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పట్టభద్రుల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ భారీ మెజార్టీతో గెలుస్తుందని ధీమా వ్యక్తం చేశారు. యువతను మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీకి పోటీ చేసేందుకు అభ్యర్థులే దొరకడం లేదన్నారు. కాంగ్రెస్ పార్టీ చేసేదే చెప్తుందని, చెప్పిన ప్రతి హామీని అమలు చేస్తుందన్నారు. మే 3న నల్గొండలో జరిగే నామినేషన్ కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీ శ్రేణులు భారీగా హాజరై విజయవంతం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు పోతు భాస్కర్, పట్టణ అధ్యక్షులు అంజద్ అలీ, జిల్లా నాయకులు వెన్న మధుకర్ రెడ్డి, చింతమళ్ళ రమేష్, నాగుల వాసు, శనగాని రాంబాబు గౌడ్, నరేందర్ నాయుడు, సాయినేత తదితరులు ఉన్నారు.

## రుచి, శుచికరమైన ఆహార పదార్థాలు అందించాలి



సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే

**ప్రజాపక్షం/సూర్యాపేట:** వినియోగదారులకు రుచి, శుచికరమైన ఆహార పదార్థాలు అందించి వారి మన్ననలు పొందాలని సూర్యాపేట జిల్లా ఎస్పి రాహుల్ హెగ్డే అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని క్యూ ఫర్ క్వాలిటీ హోటల్‌ను ప్రముఖ పారిశ్రామికవేత్త మీలా మహాదేవ్‌తో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సామాన్య ప్రజలకు అందుబాటులో ఉండే ధరలతో ఆహార పదార్థాలు అందించాలన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గండూరి పావనికృపాకర్, కోటగిరి రాధాకృష్ణ, సాంబశివరావు, డాక్టర్ రాంమూర్తి, తోట శ్యాంప్రసాద్, పెద్దిరెడ్డి గణేష్, నిర్వహకులు కోటగిరి సంతోష్, శ్యామల సందీప్ తదితరులు పాల్గొన్నారు.

## దైవచింతనతో మానసిక ప్రశాంతత

ప్రజాపక్షం/చండంపేట : దైవ చింతనతో మానసిక ప్రశాంతత లభిస్తుందని బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు, మాజీ ఎంఎల్ఏ రమావత్ రవీంద్రకుమార్ అన్నారు. ఆదివారం చందంపేట మండలం గాగిళ్ళపురం గ్రామంలో బొడ్రాయి పండుగ సందర్భంగా రవీంద్రకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈసందర్భంగాఆయన మాట్లాడుతూ ప్రతి ఒక్కరు అధ్యాత్మిక చింతన కలిగి ఉండాలని ఆయన అన్నారు. అనంతరం రవీంద్రకుమార్‌ను గ్రామస్థులు సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల ఉపాధ్యక్షులు యసాని రాజవర్ధన్‌రెడ్డి, మాజీ రైతు బంధు అధ్యక్షులు బోయపల్లి శ్రీనివాస్, మోహన్‌కృష్ణ, రాములు, కొండల్ రెడ్డి, కృష్ణ, మహేష్, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/హుజూర్‌నగర్ : ప్రపంచ కార్మికుల దినోత్సవమైన మేడేను విజయవంతం చేయాలని టిఆర్ఎస్‌కెవి నియోజకవర్గ అధ్యక్షుడు పచ్చిపాల ఉపేందర్‌యాదవ్ కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలో బిఆర్ఎస్‌కెవి అనుబంధ సంఘమైన బజార్ హమాలీ సంఘం జనరల్ బాడీ సమావేశాన్ని నిర్వహించడం జరిగింది.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ వ్యాప్తంగా టిఆర్ఎస్‌కెవి అనుబంధ కార్మిక సంఘాల నాయకులు,కార్మికులు మేడే వేడుకలను ఘనంగా నిర్వహించాలని పిలుపునిచ్చారు.కార్య క్రమంలో టిఆర్ఎస్‌కెవి నాయకులు మునంగి శ్రీను,వెంకన్న,రామయ్య,బాలకృష్ణ, వీరబాబు,కోటేశ్వరరావు,ధనయ,నరసింహా రావు, లింగయ్య,వెంకన్న,వీరబాబు,హమలీ కార్మికులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం



ప్రజాపక్షం/నేరేడుచర్ల : మండలంలోని పెంచికల్‌దిన్నె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో 20042005 బ్యాచ్‌కు చెందిన పూర్వ విద్యార్థులు ఆత్మీయ సమ్మేళనంను ఆదివారం ఘనంగా నిర్వహించారు.వివిధ ప్రాంతాల నుండి వచ్చిన పూర్వ విద్యార్థులు తమకు పాఠాలు చెప్పిన గురువులను సన్మానించి అనుభవాలను పంచుకున్నారు.పూర్వ విద్యార్థులు ఆటపాటలతో ఉత్సాహంగా,ఉల్లాసంగా గడిపారు. పూర్వవిద్యార్థులు ఒకరినొకరు తమ యోగక్షేమాలను అడిగి తెలుసుకు న్నారు.తాము చదువుకున్న పాఠశాలకు ఆగస్టు 15న మైక్ సెట్ బహూకరించనున్నామని పూర్వ విద్యార్థులు తెలిపారు. కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఇంటర్ విద్యార్థులకు ప్రతిభా పురస్కారాలు



ప్రజాపక్షం/కోదాడరూరల్ : మండలంలోని రామలక్ష్మీ పురం గ్రామంలో ప్రాథమిక పాఠశాలలో ఇంటర్ విద్యార్థులకు విద్యా భవిష్యత్తు ప్రతిభా పురస్కారాలు ఆదివారం అందించడం జరిగింది. కమిటీ నిర్వాహకులు అన్నెం నరసింహారెడ్డి(స్రవంతి దంపతులు అన్నెం పాపిరెడ్డి ఆధ్వర్యంలో ఇంటర్ ప్రథమ,ద్వితీయ సంవత్సరం పూర్తయిన విద్యార్థులను ప్రతిభా పురస్కారాలతో సత్కరించడం జరిగింది.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థిని,విద్యార్థులు భవిష్యత్తులో ఉన్నతమైన చదువులు చదివి ప్రభుత్వ కొలువులలో,ఐటీ రంగంలో అద్భుతమైన ఫలితాలు సాధించి జన్మనిచ్చిన గ్రామంను, తల్లిదండ్రులను,పాఠాలు నేర్పిన ఉపాధ్యాయులను గౌరవిస్తూ సమాజంలో చదువుకుంటే విలువలతో బ్రతికేందుకు ఎంతగానో ఉపయోగపడుతుందన్నారు.కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం బడుగుల సైదులు,గురుకుల అధ్యాపకులు బుడిగ వీరబాబు, భాస్కర్, అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ జ్యోతి, ఎన్ఆర్ఐలు బాలనాగిరెడ్డి, నరసింహారెడ్డి, వీరనాగిరెడ్డి, గ్రామ పెద్దలు లక్ష్మారెడ్డి,వెంకటరెడ్డి, వెంకటనరసయ్య, శ్రీను పాల్గొన్నారు.

# సమసమాజాన్ని నిర్మించేందుకు నడుంబిగించాలి

ప్రజాపక్షం/భూదాన్ పోచంపల్లి : మహనీయుల స్ఫూర్తితో సమ సమాజాన్ని నిర్మించేందుకు నడుంబిగించాలని బహుజన ప్రజాశక్తి రాష్ట్ర కన్వీనర్ నల్ల లక్ష్మణ్ పిలుపు నిచ్చారు.పట్టణ కేంద్రంలోని సాయి బాలాజీ ఫంక్షన్ హాల్లో శనివారం రాత్రి బహుజన ప్రజా శక్తి ఆధ్వర్యంలో ఆయన అధ్యక్షతన జరిగిన సమావేశంలో మాట్లాడుతూ ఈ దేశంలో,రాష్ట్రంలో నేటికీ మనుషులంతా సమానం అనే భావనతో కలిసి మెలిసి జీవించే పరిస్థితులు లేవని తారతమ్యం చూపిస్తూ ఆర్థికంగా సామాజికంగా రాజకీయంగా ఎదగకుండా అణగదొక్కుతున్నారని పాలకులను తీవ్రంగా విమర్శించారు. కులాలతో మతాలతో వేరు చేసి ప్రలోభాలకు గురిచేసి జనాభాలో బహుజనులు 90 శాతం మంది ఉన్నప్పటికీ బాగుపడకుండా ఆధిపత్యం చెలాయిస్తూ అగ్రకుల అహంకారం బుసలు కొడుతూనే ఉందని అన్నారు.ప్రభుత్వాలెన్ని మారిన నేతలెంత మంది వచ్చినా అభివృద్ధి సంక్షేమంలో ప్రపంచంతో పోటీ పడుతున్నా కుల వ్యవస్థను రూపుమాపలేక కులవివక్షతతో ఆధిపత్యం వేయి పడగలెత్తి సామాన్యులపై విషం కక్కుతూనే ఉన్నారని ధ్వజమెత్తారు. ఒక రకంగా సాంఘిక దురాచారంవలే కుల వ్యవస్థను చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.విద్య విజ్ఞానానికి దూరంగా ఉంచి వెట్టి చాకిరి చేయించుకుని దౌర్జన్యంగా బెదిరించి ఊడిగం చేయించుకున్న పనులే మన కులవృత్తులుగా నాటి బడా నాయకులు మార్చారన్నారు. కుల వివక్షతను అంతమ



వ్వాలంటే పూలే,అంబేద్కర్ మహనీయుల సిద్ధాంతమే సరైన మార్గమని హితవు పలికారు. దేశానికి రాష్ట్రానికి మూఢత్వం బానిసత్వం నుండి విముక్తి జరిగినప్పుడే ప్రజాస్వామ్యం వికసిస్తుందని చెప్పారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్, బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర అధ్యక్షులు దాసు సురేష్ నేతలు హాజరయ్యారు.ఈ సమావేశంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు పాక మల్లేష్ యాదవ్,చింతకింది రమేష్, కొయ్యడ నరసింహ,చేరాల లింగయ్య , భారత భూషణ్ ,దబ్బికారి ప్రేమ్, కొయ్యడ నరసింహ, చింతల ప్రకాష్, కుక్క బాల నరసింహ,కుక్క శివ మూటపురం రవి,కుక్క స్వామి, కరగల్ల కుమార్, నల్ల నాగేష్, సీత సత్యనారాయణ, గునిగంటి మల్లేష్ ,పోచనం శీను కప్పెర బిక్షపతి, కొండమడుగు ఎల్లస్వామి,పెద్దల నరసింహ బండిరాల సుశీల, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# ఇండియా కూటమి అభ్యర్థులను గెలిపించాలి

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : ప్రజల ఆస్తులను కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేసి యేడాదికి కోటి ఉద్యోగాలని మోసం చేసిన బిజెపిని ఈ ఎన్నికల్లో ఓడించి ప్రభుత్వ రంగ సంస్థలను, ప్రజాస్వామ్యాన్ని కాపాడుతామని వాగ్దానం చేసిన ఇండియా కూటమి అభ్యర్థులకు మద్దతిచ్చి భారీ మెజార్టీతో గెలిపించాలని తెలంగాణ జన సమితి జిల్లా అధ్యక్షులు పన్నాల గోపాల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి గుండెబోయిన నాగేశ్వరరావు యాదవ్ ఓటర్లకు పిలుపునిచ్చారు. ఆ పార్టీ కార్యాలయంలో ఆదివారం నిర్వహించిన సమావేశంలో వారు మాట్లాడుతూ బిజెపి 2014 ఎన్నికలలో 100 స్మార్ట్ సిటీలు కట్టించి ఆ స్మార్ట్ సిటీలలో 100 ఫ్యాక్టరీలు పెట్టించి సంవత్సరానికి రెండు కోట్ల హిందూ యువకులకు ఉద్యోగాలు ఇస్తానని మోదీ మాయమాటలు చెప్పి 2024 వచ్చేసరికి అవన్నీ పక్కన పెట్టి మన హిందువుల పిల్లల పుస్తకాల ఫీజులపై 18 శాతం జీఎస్టీ పన్ను వసూలు చేస్తూ చివరికి మనం తినే బియ్యం ,పప్పు ధాన్యాలపై ,చచ్చిన శవానికి కప్పే గుడ్డపై కూడా 18 శాతం జీఎస్టీ పన్ను



వసూలు చేసి ప్రజలపై పెనుభారం మోపారన్నారు. భారత రాజ్యాంగ విలువలను కాపాడే ప్రజాస్వామ్యానికి జీవం పోసే రాజకీయాలను తెస్తున్న ఇండియా కూటమి గెలుపు ఇవాళ అందరికి అవసరమని, ఈ పార్లమెంట్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి ప్రజాస్వామ్యాన్ని కాపాడుకుందామన్నారు. ఈ సమావేశంలో కార్యదర్శి క్రాంతి కుమార్, ధీరావత్ వీర నాయక్, కర్నే కంటి కిరణ్ ,పగిళ్ల ఆంజనేయులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిఎస్‌పి జిల్లా ఇంచార్జీ కట్ల జగన్నాధం టిజెఎస్‌లో చేరారు.

# హమాలీల సాధారణ మరణానికి 5లక్షల బీమా ఇవ్వాలి

ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్ : తెలంగాణ రాష్ట్రంలో హమాలీ కార్మికులకు రాష్ట్ర ప్రభుత్వం రూ. 5లక్షల బీమా ఇవ్వాలని బిఆర్‌టియూ జిల్లా అధ్యక్షులు వెంపటి గురుజీ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని నవోదయ రైస్ మిల్‌లో మేడేను విజయవంతం చేయాలని హమాలీ కార్మికులతో సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రైస్ ఇండస్ట్రీస్‌ను షెడ్యూల్ జాబితాలో చేర్చాలన్నారు. హమాలీ కార్మికులు ఐక్యంగా ఉండి తమ సమస్యలను పరిష్కరించుకొని, హక్కులను సాధించుకోవాలన్నారు. కేంద్రంలోని భాజపా, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అవలంభిస్తున్న కార్మిక వ్యతిరేక విధానాలను తిప్పికొట్టే విధంగా పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్



ఎస్‌కు మద్దతు ఇవ్వాలని కోరారు. ఈ సమావేశంలో హమాలీ మేస్త్రీలు యాదగిరి, నాగు, లింగయ్య, దుర్గయ్య, రవి, వెంకన్న, సైదులు, కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# జోరుగా కాంగ్రెస్‌లోకి వలసలు

ప్రజాపక్షం/చందంపేట : కాంగ్రెస్ పార్టీలోకి జోరుగా వలసలు కొనసాగుతున్నాయి. ఆదివారం చందంపేట మండలం మూడుదండ్ల గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ నాయకులు జక్కుల మున్నయ్యతో పాటు కార్యకర్తలు పెద్ద ఎత్తున దేవరకొండ ఎంఎల్ఏ నేనావత్ బాలు నాయక్ సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన



వారికి కాంగ్రెస్ కండువా కప్పి పార్టీలోకి ఎంఎల్ఏ బాలునాయక్ ఆహ్వానించారు.ఈ సందర్భంగా బాలునాయక్ మాట్లాడుతూ నియోజకవర్గంలో బిఆర్ఎస్ పార్టీ కనుమరుగు అయిపోతుందని కాంగ్రెస్ పార్టీ ప్రవేశపెట్టిన పథకాలు చూసి పేద ప్రజలకు మేలు జరుగుతుందని ఉద్దేశంతో గ్రామాలలో నాయకులు, కార్యకర్తలు కాంగ్రెస్ పార్టీలోకి వస్తున్నారని అన్నారు. జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో దేవరకొండ నియోజకవర్గం నుండి లక్ష మెజార్టీతో ఎంపి అభ్యర్థి రఘువీర్‌రెడ్డిని గెలిపించాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పిసిసి సభ్యులు, పిఎసిఎస్‌చైర్మన్ జాల నర్సింహారెడ్డి, మండల అధ్యక్షులు బద్యనాయక్, నల్గొండ పార్లమెంట్ కో ఆర్డినేటర్ సిరాజ్ ఖాన్, సర్వయ్య, హరికృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## మాతృ పార్టీలో చేరడం ఆనందంగా ఉంది



ప్రజాపక్షం/సూర్యాపేట టౌన్: గత నాలుగు దశాబ్దాలుగా కాంగ్రెస్ పార్టీలో కొనసాగి క్షణికావేశంలో పార్టీని వీడి తిరిగి మాతృ పార్టీలో చేరడం ఆనందంగా ఉందని డాక్టర్ అనుములపురి రవిబాబు అన్నారు. ఇటీవల గాంధీభవన్‌లో జగ్గారెడ్డి, కోదండరెడ్డిల సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. ఆదివారం ఆయన మీడియాతో మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో సూర్యాపేట ఎమ్మెల్యే టికెట్ ఆశించి భంగపడడంతో క్షణికావేశంతో పార్టీని వీడానని పాశ్చాత్తాపంతో తిరిగి కాంగ్రెస్ పార్టీలో చేరినట్లు తెలిపారు. రానున్న పార్లమెట్ ఎన్నికల్లో రాష్ట్ర వ్యాప్తంగా కాంగ్రెస్ పార్టీ అభ్యర్థుల గెలుపు కోసం పని చేస్తానని చెప్పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారధ్యంలో రాష్ట్రంలో 14 ఎంపీ స్థానాల్లో విజయం సాధించడం ఖాయమన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం



ప్రజాపక్షం/చివ్వెంల : మండల పరిధిలోని చందుపట్ల జిల్లా పరిషత్ పాఠశాలకు చెందిన 200203 పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. అనంతరం నాటి ఉపాధ్యాయులు కృష్ణమూర్తి, ఉపాధ్యాయులు వి వెంకటేశ్వర్లు, సుందర్ రావు, శ్రీనివాస్, యాదయ్య, జి వెంకటేశ్వర్లు, తబిత, పుష్ప, దేవయ్య, మల్సూర్, సురేష్ రెడ్డిలను మెమోంటోలు అందజేసి సన్మానించారు. ఈ సందర్భంగా నాటి జ్ఞాపకాలను నేమరవేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. ఈ కార్యక్రమంలో పూర్వ విద్యార్థులు అనంతుల మధు, సిద్దోజ్, రమేష్, వట్టికూటి సైదులు, గోపి, విజయ, భాగ్యరేఖ, సరిత, రవీందర్, అంజి, కిషోర్, నాగరాజు, భీమ్లా, మురళి, ఝాన్సీ, సుందరయ్య తదితరులు పాల్గొన్నారు.

## మేడేను విజయవంతం చేయాలి

ప్రజాపక్షం/గుండాల : మేడేను విజయవంతం చేయాలని సిపిఐ మండల కార్యదర్శి అనంతుల రామచంద్రయ్య కార్మికులకు పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రమ జీవుల పనిగంటలు తగ్గింపుకై పోరాటాలు చేసి సాధించుకున్న హక్కులను నేడు కాపాడుకోవడానికి పోరాటాలు చేయాల్సి వస్తుందని ఆయన అన్నారు. 44 కార్మిక చట్టాలను పెట్టుబడిదారులకు రెడ్ కార్పెట్ వేస్తూ నాలుగు కోడ్‌లుగా చేసి కార్మికులకు తీవ్రమైన అన్యాయం చేశారని విమర్శించారు. సమాన పనికి సమాన వేతనం అమలు చేయాలని గతంలో సుప్రీం కోర్టు చెప్పిన మోడీ ప్రభుత్వం అమలు చేయడం లేదన్నారు. దేశంలో నిత్యవసరాలు, నిరుద్యోగం, పేదరికం పెరిగాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కార్మికులు, కర్షకులు, రైతులు, పేద ప్రజలు రాబోయే ఎన్నికల్లో ఓటు ద్వారా మోడీ ప్రభుత్వానికి బుద్ధి చెప్పాలని ఆయన పిలుపునిచ్చారు.

## మారుపాక అంజయ్య ఆర్థిక సాయం



ప్రజాపక్షం/ఆత్మకూర్ (యం) : మండలంలోని తుక్కాపురంలో గడ్డం శోభ మృతి చెందగా వారి కుటుంబానికి తాజా మాజీ ఉపసర్పంచ్ మారుపాక అంజయ్య రూ.5000 ఆర్థిక సహాయం అందజేశారు. ఈ కార్యక్రమంలో తాజా మాజీ సర్పంచ్ దయ్యాల రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటి ప్రచారం



ప్రజాపక్షం/మోటకొండూర్ : మోటకొండూరు మండల కేంద్రంలో భువనగిరి పార్లమెంట్ కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ఎన్నికల ప్రచారంలో భాగంగా మోటకొండూరు మండల కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహానికి మోటకొండూరు మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యెల్లంల సంజీవరెడ్డి పూల మాలలు వేసి మండల కేంద్రంలో గడప గడపకు ప్రచారం చేస్తూ కాంగ్రెస్ పార్టీకి ఓటు వేయాలని అభ్యర్థించారు.ఈ కార్యక్రమంలో యాదాద్రి భువనగిరి జిల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు,మహిళ నాయకులు,యూత్ కాంగ్రెస్ నాయకులు,ఎన్ ఎస్ యు ఐ నాయకులు ,కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, శ్రేణులు తదితరులు పాల్గొన్నారు.

## కార్యకర్తలకు అండగా ఉంటా

ప్రజాపక్షం/ రామన్నపేట : అధికారం, పదవులతో సంబంధం లేకుండా కష్టపడే ప్రతి కార్యకర్తకు బీఆర్ఎస్ పార్టీ అండగా ఉంటుందని మాజీ ఎమ్మెల్యే చిరుమర్తి లింగయ్య అన్నారు. ఆదివారం మండల బీఆర్ఎస్ కార్యకర్తల సమావేశంలో జడ్పీ ఛైర్మన్ ఎలిమినేటి సందీప్‌రెడ్డితో కలిసి పాల్గొని మాట్లాడారు. పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి కామ మల్లేష్ గెలుపుకు కృషి చేయాలన్నారు. నాయకులు, కార్యకర్తలు బూత్ స్థాయిలో కష్టపడి పనిచేయాలన్నారు. పార్టీ బలోపేతానికి అందరు సమిష్టిగా కృషి చేయాలన్నారు. హామీలను అమలు చేయలేని కాంగ్రెస్‌పై ప్రజలు విశ్వాసం కోల్పోయారని, బీఆర్ఎస్ పార్టీని ప్రజలు కోరుకుంటున్నారని అన్నారు. ఈ నేపథ్యంలో ప్రస్తుత పార్లమెంట్ ఎన్నికల్లో బీఆర్ఎస్ ఎంపీ అభ్యర్థి క్యామ మల్లేష్‌ను గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో పార్టీ మండల ప్రధాన కార్యదర్శి పోషబోయిన మల్లేశం, ఎంపీటీసీలు వేమవరం సుధీర్ బాబు, ఎండి.ఆమేర్, పట్టణ అధ్యక్షుడు పోతరాజు సాయి, నాయకులు బందెల రాములు, కన్నెబోయిన బలరాం, కంభంపాటి శ్రీనివాస్, బొక్క మాధవరెడ్డి, బత్తుల వెంకన్న, సాల్వేరు అశోక్, పున్నా వెంకటేశం, చాంద్, స్వామి, యాదయ్య, సల్ల సత్యప్రకాశ్, ముకుందం, అల్లయ్య, రాము, శివ, గౌస్, అనంతచారి, శ్రీనివాస్, ప్రతాప్‌రెడ్డి, శ్రీశైలం, నరేందర్, రవీందర్, శ్రీధర్, రాజు, రహైన్, ఆరిఫ్ తదితరులు పాల్గొన్నారు.

# గాంధీభవన్‌లో చేరిన నాయకుల చేరిక చెల్లదు

ప్రజాపక్షం/భువనగిరిరూరల్ : గత ఎమ్మెల్యే ఎన్నికలలో పార్టీకి వెన్నుపోటు పొడిచిన నాయకుల చేరికలను తీవ్రంగా ఖండిస్తున్నామని భువనగిరి మున్సిపల్ చైర్మన్ పోతంశెట్టి వెంకటేశ్వర్లు, కాంగ్రెస్ పార్టీ టౌన్ అధ్యక్షులు కూర వెంకటేష్, మండల అధ్యక్షుడు ఎలిమినేటి కృష్ణారెడ్డి అన్నారు. భువనగిరి పట్టణంలో కాంగ్రెస్ పార్టీలో చేరికలను వ్యతిరేకిస్తూ మీడియా సమావేశం ఆదివారం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ బిఆర్ఎస్ పార్టీకి తొత్తులుగా వ్యవరిస్తూ కాంగ్రెస్ పార్టీలో చీలికలకు కారణమయ్యారని మండిపడ్డారు. అభిప్రాయ సేకరణ లేకుండా, గ్రామ కమిటీకి సమాచారం తెలియకుండా అధిష్టానం ఎలా చేర్చుకుంటారని మీడియా ముఖంగా ప్రశ్నించారు. స్థానిక ఎమ్మెల్యే, గ్రామ కమిటీ అనుమతి లేకుండా చేరుకలు చెల్లవు అని పేర్కొన్నారు. మండల కమిటీకి సమాచారం లేకుండా పార్టీలో చేరితే సహాయ నిరాకరణ చేస్తామని మీడియా ముఖంగా హెచ్చరించారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరడం వారికి అలవేటనని ఎద్దేవా చేశారు. ఇలాంటి నమ్మక ద్రోహుల్ని తరిమి కొట్టాలని పార్టీ హై కమాండ్‌ను కోరారు. గ్రామ కమిటీ కార్యకర్తల మనోభావాలు దెబ్బతీసెల చేరికల కరెక్ట్ కాదని హెచ్చరించారు. దో నెంబర్, తీన్ నెంబర్ అయినటువంటి లింగమ్ యాదవ్, చింతల వెంకటేశ్వర్ రెడ్డి, చిన్నం శ్రీనివాస్, గోదా శ్రీరాములు గౌడ్ పార్టీలో చేరితే ఒప్పుకునే ప్రసక్తే లేదని అన్నారు. వారు



చేరితే పార్టీలో చిచ్చులు పెట్టి ఐక్యంగా ఉన్న పార్టీ క్యాడర్‌ను భ్రష్టు పట్టిస్తారని తెలిపారు. ఊసరవెల్లి లెక్క పూట పూటకు పార్టీని మార్చే వారితో కాంగ్రెస్ పార్టీకి ఉనికికే ప్రమాదం అని అన్నారు. ఏ పార్టీ అధికారంలో ఉంటే ఆ పార్టీలో చేరి దందాలు, బ్లాక్ మెయిల్ రాజకీయాలు చేస్తారన్నారు. ఒకవేళ వారి చేరికలు నిజమే అయితే గుంపులో గోవింద లెక్క పోయి ఎమ్మెల్యే రాజగోపాల్ రెడ్డి కి కండువాలు కప్పి సోషల్ మీడియాలో ఫోటోలు వైరల్ చేస్తూ చీప్ ట్రిక్స్‌లను ఎందుకు ప్లే చేస్తారని ప్రశ్నించారు. గ్రామ కమిటీ, స్థానిక ప్రజా ప్రతినిధుల, ఎమ్మెల్యే సంప్రదింపులతో పార్టీలో చేరికలు జరుగుతేనే పార్టీ క్యాడర్ నుంచి సాముచిత స్థానం ఉంటుందని తెలిపారు. ఈ సమావేశంలో బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు చిక్కుల వెంకటేష్ యూత్ కాంగ్రెస్ నియోజకవర్గ అధ్యక్షులు ఆవేస్ చిష్తి, విఠలా బాలరాజ్ బీచ్కుంట సత్యనారాయణ చల్లగుల్ల రఘు బాబు ఎడ్ల శీను ఏడు మేకల మహేష్ నాయకులు , కార్యకర్తలు పాల్గొన్నారు.

# గెలిపిస్తే రామన్నపేట నియోజకవర్గంగా పునరుద్ధరణ

ప్రజాపక్షం/ రామన్నపేట : ఆదరించి గెలిపిస్తే రామన్నపేటను నియోజకవర్గంగా పునరుద్దరించి అభివృద్ధి చేస్తానని భువనగిరి సీపీఎం ఎంపీ అభ్యర్థి ఎండి.జహంగీర్ అన్నారు. రామన్నపేట మండలంలోని పలు గ్రామాల్లో ప్రచారంలో పాల్గొన్న ఆయన ఓట్లను అభ్యర్థించారు నీర్నముల గ్రామంలో ప్రారంభమైన ప్రచారంలో ఆయన మాట్లాడుతూ రామన్నపేట నిజాం కాలం నుంచి తాలు కాగా అనంతరం నియోజకవర్గంగా ఉండి పాలకుల నిర్లక్ష్యంతో నియోజకవర్గం రద్దు కావడంతో అభివృద్ధికి ఆమడదూరంలో ఉందన్నారు. ఈ ప్రాంతం నుంచి ప్రజా ప్రతినిధులు గెలవకపోవడంతో వచ్చే పాలకుల నిర్లక్ష్యానికి నిలువెత్తు నిదర్శనంగా ఉందన్నారు. ప్రభుత్వ ఆసుపత్రి నిర్మించి 55 సంవత్సరాలువుతన్నా భవనం శిథిలావస్థకు చేరి ప్రమాదంగా మారిందన్నారు. కనీసం వచ్చే రోగుల సంఖ్యకు అనుగుణంగా డాక్టర్లు లేరని, ఏరియా ఆసుపత్రిగా చేస్తామన్న పాలకులు 15 సంవత్సరాలు దాటినా ఇప్పటికి అలాగే ఉందన్నారు. చిన్న నీటి వనరులైన ధర్మారెడ్డి, పిలాయిపల్లి కాల్వలు దశాబ్దాల తరబడి పూర్తికాకుండా ఉన్నాయన్నారు. మండల పరిసర ప్రాంతాలకు జీవనాధారమైన మూసీ నది కాలుష్యం మూలంగా ప్రజారోగ్యం దెబ్బతిని భవిష్యత్ తరాల జీవనం ప్రశ్నార్థకంగా మారిందన్నారు. ప్రజలకు ఉపాది లేక గత కాలం నుంచి సంవత్సరాల తరబడి సుదూర ప్రాంతాలకు కుటుంబాలను వదిలి వలసపోతున్నారని అన్నారు. ఎంపీగా అవ



కాశం కల్పించి పార్లమెంట్‌కు పంపిస్తే ప్రాంత ప్రజల సమస్యలపై మాట్లాడుతానన్నారు. బీజేపీ, కాంగ్రెస్, బీఆర్ఎస్ అభ్యర్థులు ధనవంతులని వారు గెలిస్తే కార్పోరేట్స్, పెట్టుబడిదారులకు కొమ్ముగాస్తారని, తిరిగి గ్రామాలవైపు కూడా చూడరని అన్నారు. మండలంలోని ఆయా గ్రామాల్లో ఆయన ప్రచారం కొనసాగింది. ప్రజానాట్య మండలి కళాకారుల ఆటపాటతో ఉత్సాహంగా జరిగింది. కార్యక్రమంలో పార్టీ జిల్లా కార్యదర్శివర్గ సభ్యుడు మేక అశోక్‌రెడ్డి, కల్లూరి మల్లేషం, మండల కార్యదర్శి బొడ్డుపల్లి వెంకటేశం, డీవైఎఫ్ఐ రాష్ట్ర కార్యదర్శి ఆనగంటి వెంకటేశం, వనం ఉపేందర్, మండల నాయకులు బోయిని ఆనంద్, మామిడి వెంకట్‌రెడ్డి, కూరెళ్ల నరసింహాచారి, వైస్ ఎంపీపీ నాగటి ఉపేందర్, మీర్ ఖాజావలి, సింగిల్‌విండో వైస్ ఛైర్మన్ అంబటి ఉపేంద్ర, రవీందర్‌రెడ్డి, కందుల హనుమంతు, గొరిగె సోములు, ఎంపీటీసీ బడుగు రమేష్, ఎర్రోళ్ల లక్ష్మమ్మ, నీల అయిలమ్మ, ఎండి.రషీద్ తదితరులు పాల్గొన్నారు.

# చట్టపరమైన భద్రత లేకనే బిసి సామాజికవర్గాలపై దాడులు

ప్రజాపక్షం/నల్లగొండ టౌన్ : చట్టపరమైన భద్రత లేని కారణంచేత బీసీ సామాజిక వర్గాల పై నిత్యం దాడులు జరుగుతున్నాయని నల్లగొండ పార్లమెంట్ స్వతంత్ర అభ్యర్థులు పాలకూరి రవి ,పాలకూరి రమాదేవిలు అన్నారు. స్థానికి బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడుతూ సమాజంలో ఎన్ని చట్టాలు వచ్చినా నేటికి కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని ఆరోపించారు. ఇలాంటి భౌతిక దాడులను అరికట్టాలంటే బీసీ సామాజిక వర్గాలలో చైతన్యం రావాలన్నారు. పార్లమెంటు ఎన్నికల్లో మన ఓటు మనం వేసుకొని తమ వాణి వినిపించాలనే ఉద్దేశ్యంతో తాము స్వతంత్ర అభ్యర్థులుగా బరిలో నిలబడడం జరిగిందని అన్నారు. వివిధ రాజకీయ పార్టీలలో పనిచేస్తున్నటువంటి బీసీ సామాజిక వర్గాలను జెండాలు మోయిస్తూ తమ దగ్గర బానిసల్లాగా చూస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రశ్నించినటువంటి కార్యకర్తలపై కులం పేరుతో దూషిస్తూ భౌతిక దాడులకు పాల్పడుతున్నారని తాను బిజెపి కార్యకర్తగా పనిచేసి ప్రశ్నించడంతో తనపై కూడా దాడి చేశారని ఆరోపించారు. ఈ సమావేశంలో బిసి కుల సంఘాల ఐక్యవేదిక జిల్లా కార్యదర్శి గడగోజు విజయ్, యువజన విభాగం జిల్లా అధ్యక్షులు దొరేపల్లి హరిశంకర్, పట్టణ అధ్యక్షులు బత్తుల శ్రీశైలం యాదవ్,మాదగోని శివ కుమార్ పాల్గొన్నారు.

## ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షుడి నియామకం

ప్రజాపక్షం/దేవరకొండ : బిజెపి ఎస్సి మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులుగా నల్గొండ జిల్లా దేవరకొండ మండలం తూర్పుపల్లి గ్రామానికి చెందిన అంకూరి నర్సింహా నియమితులయ్యారు. మారుమూల పల్లెటూరిలో జన్మించి విద్యార్థి దశలో అంకూరి నర్సింహా ఏబివిపి ఉద్యమాలకు ఆకర్షితులై చిన్నతనం నుండే ఏబివిపి కార్యక్రమాల్లో పాల్గొనేవారని అన్నారు. సాధారణ కార్యకర్త నుండి ఏబివిపి నగర కార్యదర్శిగా, బాగ్ ప్రముఖ్‌గా, రాష్ట్ర కార్యవర్గ సభ్యులుగా, యువ మోర్చా రాష్ట్ర కార్యవర్గ సభ్యునిగా, రాజకీయంగా బిజెపి అనుభబంధ సంస్థల్లో ఉద్యమిస్తూ బిజెపి నల్గొండ జిల్లా ఉపాధ్యక్షులుగా కొనసాగారు. నిరంతరం పోరాటం చేస్తూ, నిరుద్యోగుల పక్షాన అనేక ఉద్యమాలు చేసి నర్సింహాను బిజెపి రాష్ట్ర ఎస్సి మోర్చా ఉపాధ్యక్షులుగా నియమించారు.

## కెటిఆర్ వ్యాఖ్యలు అర్ధరహితం



ప్రజాపక్షం/కొండమల్లేపల్లి : జరగబోయే పార్లమెంట్ ఎన్నికలు వాటి ఫలితాలపై బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ ఐటీ మంత్రి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలు అర్ధరహితం అని కొండమల్లేపల్లి వైస్ ఎంపిపి కాసర్ల వెంకటేశ్వర్లు ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం అధికారంలోకి రాదని బిజెపి తో తమకు ఉన్న లోపాయికారి ఒప్పందాన్ని కేటీఆర్ చెప్పకనే చెప్పినట్లు ఉందని అన్నారు. బిజెపికి బిఆర్ఎస్ బిటీం అని కేటీఆర్ చేసిన వ్యాఖ్యలతో తేలిపోయిందని అన్నారు. ప్రజా సంక్షేమమే ధ్యేయంగా ప్రభుత్వం ఏర్పడ్డ వంద రోజులలోనే పాలనను ప్రజలకు చేరవేసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని అన్నారు. ప్రస్తుతం కేటీఆర్ కొండమల్లేపల్లికి వస్తే ఆహ్వానం పలకడానికి పట్టుమని పది మంది కార్యకర్తలు కూడా కరువయ్యారని అన్నారు. ఇకనైనా కేటీఆర్ గాల్లో కాకుండా నేల మీద నిలబడి స్పృహలో ఉండి వాస్తవాలు తెలుసుకొని మాట్లాడలని హితవు పలికారు.

## కాంగ్రెస్‌లో చేరిన కౌన్సిలర్లు



ప్రజాపక్షం/చౌటుప్పల్ : చౌటుప్పల్ మున్సిపాలిటీ కౌన్సిలర్లు ఎంఎల్‌ఏ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి సమక్షంలో ఆదివారం కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారిలో బిఆర్ఎస్ పార్టీకి చెందిన కౌన్సిలర్లు కొరగొని లింగస్వామి,బత్తుల రాజ్యలక్ష్మి, బండమీది మల్లేశం, బొడిగె అరుణ బాలకృష్ణ, సుల్తాన్ రాజు, ఎండి.బాబా షరీఫ్,నాయకులు కానుగు వెంకటయ్య, చిలువేరు శ్రీశైలం, యాదయ్య లు ఉన్నారు. ఈ కార్యక్రమంలో భువనగిరి ఎంపీ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రెడ్డి, ఎంపీపీ తాడూరి వెంకట్ రెడ్డి, మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షులు బోయ దేవేందర్, మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నరసింహ తదితరులు పాల్గొన్నారు.

## బిజెపిలోకి చేరికలు

ప్రజాపక్షం/బొమ్మరామారం : మండలంలోని తూముకుంట పర్వతాపురం గ్రామాల్లోని వివిధ పార్టీలకు చెందిన నాయకులు వారి పార్టీలకు రాజీనామా చేసి బిజెపి మండల అధ్యక్షులు చిమ్ముల రవీందర్ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం మండల పార్టీ కార్యాలయంలో బిజెపి పార్టీలో చేరారు. వారిని బిజెపి మండల అధ్యక్షులు కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భువనగిరి కోట మీద కాషాయం జెండా ఎగరడం ఖాయమని ఆయన అన్నారు. ప్రధానమంత్రి మోడీ చేసిన అభివృద్ధి పనులకు ఆకర్షితులై వివిధ పార్టీలకు చెందినవారు బిజెపి పార్టీలో చేరుతున్నారని బిజెపి పార్టీ కార్యకర్తలు అందరూ సైనికుల పనిచేసి భువనగిరి లో కాషాయం జండా ఎగరవేయలని కోరారు. ఈ కార్యక్రమంలో మర్యాల ఎంపిటిసి అనిత కావ్య ఈశ్వర్ గౌడ్, ప్రధాన కార్యదర్శులు భీమ్ రాజ్, పరిద మహేష్, ఆంజనేయులు గాంధీ, నాయకులు వెంకటేష్ గౌడ్, గుండ్ల గోపాల్, రవిశంకర్, బిజెపి సోషల్ మీడియా కన్వీనర్ పాములపర్తి నరేష్ చారి, రెడ్డబోయిన నాగేష్, రాజయ్య, కార్యకర్తలు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ప్రచారం

ప్రజాపక్షం/ రామన్నపేట : మండల కేంద్రంలో బీజేపీ భువనగిరి ఎంపీ అభ్యర్థి బూర నర్సయ్యగౌడ్‌కు ఓటు వేయాలని కోరుతూ మాజీ ఎంపీటీసీ, పీఏసీఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరచారి ఆధ్వర్యంలో బీజేపీ నాయకులు ఆదివారం ఇంటింటి ప్రచారం నిర్వహించారు. కార్యక్రమంలో నకిరేకంటి సుందర్శన్, గురుకు సైదులు, కొమ్ము యాదయ్య, భిక్షపతి, లింగయ్య, హరిబాబు, సుధాకర్‌గౌడ్, మురళీధర్‌గౌడ్, చక్రపాణి, బోడ యాదగిరి తదితరులు పాల్గొన్నారు.
ఫోటోరైటప్: ఇంటింటి ప్రచారం చేస్తున్న బీజేపీ నాయకులు.

# కెసిఆర్ కుటుంబం జైలుకు పోవడం ఖాయం

## ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి



**ప్రజాపక్షం/చౌటుప్పల్ :** రాష్ట్ర సంపదను దోపిడీ చేసి మిగులు బడ్జెట్ ఉన్న రాష్ట్రాన్ని అప్పుల రాష్ట్రంగా కేసీఆర్ తయారు చేశారని మునుగోడు ఎమ్మెల్యే కోమటి రెడ్డి రాజగోపాల్ రెడ్డి ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అనేక అవకతవకలకు పాల్పడ్డారని విమర్శించారు. చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం లోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రాజగోపాల్ రెడ్డి సమక్షంలో వివిధ పార్టీలకు చెందిన నాయకులు, చౌటుప్పల్ మున్సిపల్ బిఆర్ఎస్ కౌన్సిలర్లు కాంగ్రెస్ పార్టీలో చేరారు. పార్టీలో చేరిన వారికి పార్టీ కండువా కప్పి కాంగ్రెస్‌లోకి ఆహ్వానించారు. అనంతరం విలేక రులతో మాట్లాడారు. మద్యం కుంభకోణంలో కేసీఆర్ కూతురు కవిత అరెస్ట్ అయిందని పునరుద్ఘాటించారు. కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్రాన్ని ఇస్తే కెసిఆర్ రాష్ట్రంలో పెద్ద ఎత్తున అవినీతికి పాల్పడ్డారని అన్నారు. ధరణి నుండి మొదలుపెడితే ప్రతి స్కీములో అవినీతి, దోపిడికి కెసిఆర్ కుటుంబం తెరలేపిందని ఆరోపించారు. తెలంగాణ రాష్ట్రం ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ పదేళ్ల తర్వాత అధికారంలోకి వచ్చిందని అన్నారు. కెసిఆర్ పాలనలో జరిగిన అవినీతి అక్రమాలను అసెంబ్లీ సాక్షిగా బయట పెట్టడం జరిగిందని తెలిపారు. రాష్ట్ర ప్రజల సంపాదన దోచుకున్న కేసీఆర్ కుటుంబాన్ని జైలుకు పంపడం ఖాయమని అన్నారు. భువనగిరి ఎంపీ అభ్యర్థిగా చామల కిరణ్ కుమార్ రెడ్డి గెలుపు ఖాయమైందని తెలిపారు. ఈ పార్లమెంట్ ఎన్నికల్లో బిఆర్ఎస్ కనుమరుగవుతుం దని స్పష్టం చేశారు. ఈ సమావేశంలో ఎంపీపీ తా డూరి వెంకట్ రెడ్డి, జడ్పిటిసి చిలుకూరు ప్రభాకర్ రె డ్డి, చౌటుప్పల్ మున్సిపల్ చైర్మన్ వెన్ రెడ్డి రాజు, సీనియర్ నాయకులు పబ్బు రాజు గౌడ్, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు ఆకుల ఇంద్రసేనారెడ్డి, మండల అధ్యక్షు లు బోయ దేవేందర్, మున్సిపాలిటీ అధ్యక్షులు సుర్వి నరసింహ, మోగుదాల రమేష్ పాల్గొన్నారు.

## బిజెపికి ఓటు వేసి గెలిపించాలి



**ప్రజాపక్షం/నల్లగొండ :** దేశం మన భవిష్యత్తు తరాలు బాగుపడాలి అంటె మోదీని మూడో సారి గెలిపించి బిజెపిని అధికారంలోకి తీసుకురావాలని బిజెపి జిల్లా అధ్యక్షులు డాక్టర్ నాగం వర్షిత్ రెడ్డి, పార్లమెంటు అభ్యర్థి శానంపూడి సైదిరెడ్డిలు కోరారు. నల్లగొండ పార్లమెంటు నియోజకవర్గ ఎన్నికల ప్రచారంలో భాగంగా మండల పరిధిలోని కొత్తపల్లి గ్రామంలో కార్నర్ సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ గత అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత అమలు కానటువంటి హామీలిచ్చి అధికారంలోకి వచ్చారని మళ్లీ పార్లమెంటు ఎన్నికల్లో అమలు చేయలేనటువంటి హామీలతో ముందుకొస్తున్నారన్నారు. వారికి ఈ ఎన్నికల్లో తగిన గుణపాఠం చెప్పేందుకు ప్రజలు సిద్ధంగా ఉన్నారన్నారు. కాంగ్రెస్‌కు, బిఆర్ఎస్‌కు ఓటు వేస్తే రాష్టానికే పరిమితమవుతుందని, బిజెపి అభ్యర్థి సైదిరెడ్డికి ఓటు వేస్తే దేశాభివృద్ధికి బాటలు వేస్తుందన్నారు. ఈ ఎన్నికల్లో బిజెపికి 400 సీట్లలో మన నల్లగొండ ఎంపి సీటు ను కూడా ఉండేలా కమలం పువ్వు గుర్తుకు ఓటు వేసి గెలిపించాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు బోగరి అనిల్ కుమార్, రాష్ట్ర కార్యదర్శి మాదగాని శ్రీనివాస్ గౌడ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు కన్మంతా రెడ్డి శ్రీదేవి రెడ్డి, పార్లమెంట్ కో కన్వీనర్ పిల్లి రామరాజు, భువనగిరి అసెంబ్లీ ఇంచార్జీ పోతేపాక సాంబయ్య, జిల్లా ప్రధాన కార్యదర్శి పోతేపాక లింగస్వామి, జిల్లా అధికార ప్రతినిధి పెరిక ముని కుమార్, మీడియా ప్రతినిధి గడ్డం మహేష్, యువ మోర్చా అధ్యక్షుడు వంగూరి రాఖి, గాయం భూపాల్ రెడ్డి, చామకూరి మహేష్, కొత్తపల్లి ప్రమోద్‌లు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌లో చేరికలు



**ప్రజాపక్షం/చండూరు:** చండూరు మండలం బంగారిగడ్డ గ్రామానికి చెందిన పలువురు బిఆర్ఎస్ నాయకులు ఆదివారం మునుగోడు ఎంఎల్ఎ కోమటిరెడ్డి రాగోపాల్‌రెడ్డి సమక్షంలో కాంగ్రెస్ పార్టీలో చేరారు. బంగారిగడ్డ బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు సుంకరి యాదయ్య ఆధ్వర్యంలో దాదాపు 20మంది బిఆర్ఎస్ నాయకులకు ఎంఎల్ఎ రాజగోపాల్‌రెడ్డి వారికి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా రాజగోపాల్‌రెడ్డి మాట్లాడుతూ పాత కొత్త అనే తేడా లేకుండా అందరూ సమిష్టిగా పనిచేసి భువనగిరి కాంగ్రెస్ అభ్యర్థి చామల కిరణ్ కుమార్ రెడ్డి ని భారీ మెజార్టీతో గెలిపించుకోవాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్‌లో చేరిన వారిలో సుంకరి యాదయ్య, కర్నాటి నర్సింహ్మా, సుంకరి నర్సింహ్మా, మాదగోని వెంకటయ్య, పనస రమేష్, కొండ్రెడ్డి నర్సింహ్మా, నకిరెకంటి యాదయ్య, పల్లె యాదయ్య, జక్కలి సైదులు, బోయపల్లి శ్రీను, నల్ల రాజు రమేష్, యాదయ్య, పటేల్ లింగయ్య, యూసుబ్ , ఇరిగి సాల్‌మన్ ఉన్నారు. ఈకార్యక్రమంలో చండూరు మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కొరిమి ఓంకారం, మాజీ మండల అధ్యక్షుడు బంగారిగడ్డ ఎంపిటిసి పల్లె వెంకన్న, కావలి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు.

# రైతులందరు ఏకమై బిజెపిని గెలిపించాలి

## బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి




**ప్రజాపక్షం/భువనగిరిరూరల్:** ప్రధాని నరేంద్ర మోడీ రైతులకు పెద్దపీట వేస్తూ అనేక సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టారని బిజెపి కిసాన్ మోర్చా రాష్ట్ర కార్యదర్శి ప్రకాష్ రెడ్డి అన్నారు. ఆదివారం స్థానిక ఎన్ఎంఆర్ గార్డెన్‌లో పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల రైతు సమ్మేళనం కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. రైతులు తలుచుకుంటే ప్రభుత్వాలు గెలుస్తాయి, ఓటమిపాలవుతాయని అన్నారు. మోసం చేసిన బిఆర్ఎస్ పార్టీని రైతులు ఓడించారని చెప్పారు. కాంగ్రెస్ పార్టీ అంటే మోసం, దగా అని అన్నారు. రుణమాఫీ చేయకుండా రైతులను మోసం చేస్తుందన్నారు. రైతులందరూ ఏకమై భువనగిరి పార్లమెంట్ అభ్యర్థి బూర నర్సయ్య గౌడ్‌ను గెలిపించాలన్నారు. అనంతరం ఉత్తమ రైతులను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో బిజెపి భువనగిరి పార్లమెంట్ కోఆర్డినేటర్ పడమటి జగన్మోహన్ రెడ్డి, మాజీ ఎంపీ చాడా సురేష్ రెడ్డి, పాపారావు, బిజెపి జిల్లా అధ్యక్షులు పాశం భాస్కర్, రాష్ట్ర అధికార ప్రతినిధి సురకంటి రంగారెడ్డి, పార్లమెంట్ నాయకులు బండారపు లింగస్వామి, రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అంజయ్య యాదవ్, బిజెపి కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు ఫకీర్ రాజేందర్ రెడ్డి, నాయకులు చంద్రశేఖర్ రెడ్డి, వెంకన్న, కొత్త రాంరెడ్డి, అచ్చయ్య, అన్నం శివకుమార్, లక్ష్మారెడ్డి, కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి వల్దాస్ కాలభైరవ నాయకులు పాల్గొన్నారు.

## నివాళులర్పించిన గుత్తా



**ప్రజాపక్షం/నల్లగొండ :** తెలంగాణ శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి భావ చిట్యాల మండలం, వనిపాకల గ్రామానికి చెందిన కర్నాటి విద్యాసాగర్ రెడ్డి ఆదివారం ఉదయం గుండె పోటుతో మృతి చెందారు. నల్లగొండ పట్టణంలో విద్యాసాగర్‌రెడ్డి నివాసంలో ఆయన పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం, సానుభూతి వ్యక్తం చేసి ఓదార్చారు. ఈ కార్యక్రమంలో మధర్ డైరీ మాజీ చైర్మన్ గుత్తా జితేందర్‌రెడ్డి, కుమారుడు అమిత్ రెడ్డి, కనగల్ జడ్‌పిటిసి చిట్ల వెంకటేశం, తెలంగాణ రిటైర్డ్ వార్డెన్ల సంఘం ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాదూరి ఇంద్రసేనారెడ్డి, రావుల శ్రీనివాస్‌రెడ్డి, మర్రెడ్డి శ్రీనివాస్‌రెడ్డి తదితరులున్నారు.

# క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలి



**ప్రజాపక్షం/సూర్యాపేట:** క్రీడాకారులు క్రీడా పోటీలను సద్వినియోగం చేసుకోవాలని ప్రముఖ పారిశ్రామికవేత్త, సుధాకర్ గ్రూప్ ఆఫ్ ఇండస్ట్రీస్ ఎండి మీలా మహాదేవ్ అన్నారు. ఆదివారం జిల్లా కేంద్రంలో ఎస్వీ డిగ్రీ కళాశాలలో సూర్యాపేట జిల్లా అథ్లెటిక్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించిన రాష్ట్ర స్థాయి అథ్లెటిక్స్ మీట్ 2024ను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్రీడలతో మానసిక ప్రశాంతతో పాటు శారీరక ధారుఢ్యానికి ఎంతో ఉపయోగపడుతుందన్నారు. క్రీడాకారులు గెలుపు ఓటములను సమానంగా స్వీకరించి క్రీడా స్ఫూర్తిని చాటాలన్నారు. అనంతరం అండర్ 14,16,18,20 సంవత్సరాల బాల బాలికలకు రన్నింగ్ విజేతలకు బహుమతులు ప్రధానం చేశారు. అథ్లెటిక్స్ పోటీల్లో రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుండి 650 మంది క్రీడాకారులు హాజరైనట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అథ్లెటిక్స్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి సారంగపాణి, జిల్లా ప్రధాన కార్యదర్శి గడ్డం వెంకటేశ్వర్లు, వ్యాయామ ఉపాధ్యాయుల సంఘం అధ్యక్షులు మల్లేష్, స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ కార్యదర్శి ఆజాం బాబా, హనుమంతరావు, కిరణ్ కుమార్, శ్రీనివాస్, యాదయ్య, మైసయ్య, సైదులు, వెంకటేష్, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ ఇంటింటా ప్రచారం



**ప్రజాపక్షం/రామన్నపేట:** భువనగిరి కాంగ్రెస్ ఎంపీ అభ్యర్థి చామల కిరణ్‌కుమార్‌రెడ్డికి ఓటు వేసి భారీ మెజారిటీతో గెలిపించాలని కోరుతూ పట్టణ కేంద్రంలో ఇంటింటా ప్రచారం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం చే పట్టిన సంక్షేమ పథకాలు వివరించి కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన హామీలను తప్పకుండా అమలు చేస్తుందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు ఎండి.జమీరొద్దిన్, సీపీఐ మండల కార్యదర్శి ఉట్కూరి నరసింహా, ఎంపీటీసీ ఎండి.రేహాన్, మాజీ సర్పంచ్ గోదాసు శిరీషపృద్వీరాజ్, జిల్లా వెంకటేష్, సాల్వేరు లింగంగ, మోటే రమేష్, ఆముద లక్ష్మ ణ్, తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**ప్రజాపక్షం/వేములపల్లి :** మండలంలోని సల్కునూరు క్రాస్ రోడ్డు వద్ద గల శ్రీ విద్యానికేతన్ ఉన్నత పాఠశాలలో 2000–2021 పదవ తరగతి బ్యాచ్ కి చెందిన విద్యార్థులు ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. 23 సంవత్సరాల తర్వాత కలుసుకున్న విద్యార్థులు ఒకరినొకరు ఆత్మీయంగా పలకరించుకున్నారు. రెండు దశాబ్దాల తర్వాత పూర్వ విద్యార్థుల సమ్మేళనం ఏర్పాటు చేసుకోవడంతో వాళ్ల ఆనందానికి అవధులు లేవు. ఈ సందర్భంగా విద్యార్థులు పాఠశాలలోని తమ జ్ఞాపకాలను పంచుకున్నారు. పాఠశాలలో పనిచేసిన ఉపాధ్యాయులు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ పాఠశాల స్థాయిలోనే క్రమశిక్షణ సంసృతి సంప్రదాయాలు అలవర్చుకోవాలని వాటిని కాపాడుకోవాలని అన్నారు. చిన్ననాటి స్నేహాన్ని మరవకుండా ఒకరినొకరు గత నూతన స్మృతులను గుర్తు చేసుకున్నారు. అదేవిధంగా విద్యార్థులు అందరూ ఉన్నత శిఖరాలను అధిరోహించినప్పుడే తల్లిదండ్రులతో పాటు ఉపాధ్యాయులు సంతోషిస్తారు అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్ వెంకట్ రెడ్డి, ముఖ్య అతిథులు భూపతిరెడ్డి, ఉపాధ్యాయులు శ్రీనివాసచారి, శ్రీనివాసరెడ్డి నాగయ్య, శ్రీనివాస్ యాదవ్, జానయ్య, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

## మే డేను కార్మికులు జయప్రదం చేయాలి



**ప్రజాపక్షం/కోదాడ:** ప్రపంచవ్యాప్తంగా జరగబోయే 138వ మేడే దినోత్సవాన్ని కార్మికులు జయప్రదం చేయాలని సిఐటియూ జిల్లా కమిటీ సభ్యులు ఎం.ముత్యాలు కార్మికులకు పిలుపునిచ్చారు.ఆదివారం పట్టణంలో సిఐటియూ ఆధ్వర్యంలో జరిగిన వివిధ కార్మిక సంఘాల సమావేశంలో ఆయన మాట్లాడుతూ దేశంలో బిజెపి ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలు తీసుకవచ్చి 29 కార్మిక చట్టాలను నాలుగు కోడ్‌లుగా విభజించి కార్మికుల జీవితాలతో చెలగాట మాడు తుందన్నారు.కార్మికవర్గం అనేక పోరాటాల ద్వారా సాధించుకున్న హక్కులను కేంద్ర ప్రభుత్వం కాలరాస్తుందన్నారు. దేశంలో ప్రభుత్వరంగ సంస్థలను ప్రైవేట్ పరం చేసి డిజిట్, పెట్రోల్, నిత్యవసర ధరలు అధికంగా పెంచి వాటిని ఆదానీ, అంబానీలకు ధారదత్తం చేస్తున్న మోడీ ప్రభుత్వానికి యావత్ కార్మికవర్గం తగిన బుద్ధి చెప్పాలన్నారు. ఎంపి ఎన్నికల్లో బిజెపిని ఓడించేందుకు కార్మికులు సిద్ధం కావాలన్నారు.కార్మికులు పల్లెల్లో, పట్టణాల్లో వాడవాడలా ఎర్రజెండాలు ఎగురవేసి ర్యాలీలు నిర్వహించాలన్నారు.కార్యక్రమంలో మన్యం లింగయ్య,సత్తిరెడ్డి, వెంకన్న, సైదులు,నాగరాజు,శ్రీనివాస్,కొండలు పా ల్గొన్నారు.